గురు వారం
26-10-2023
సంపుటి - 08,
సంచిక - 371
పేజీలు - 4
వెల రూ. 5/-
Telangana
Andhra Pradesh
CEO & Editor : G. PRUDHVIRAJ
RNI NO: TELTEL/2016/73311
www.samasamajam.in
# సమ సమాజం
SAMA SAMAJAM TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
❍ Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Warangal, Medak, Karimnagar, Kammam, Vishakapatnam, Vijayawada, Ongole

# బిజెపికి రాజగోపాల్‌రెడ్డి రాజీనామా

## కాంగ్రెస్‌లో చేరేందుకు రంగం సిద్ధం



➤కెసిఆర్ నియంతృత్వ పాలనను అంతమొందించడమే లక్ష్యం
➤ఏనాడు స్వార్థ రాజకీయాల కోసం ఆరాటపడలేదు
➤ప్రజల ఆలోచనలకు అనుగుణంగానే నిర్ణయం తీసుకున్నా
➤కాంగ్రెస్ చేరిన తరువాత ఆదరించాలని కోరుతున్నా : రాజగోపాల్‌రెడ్డి

**హైదరాబాద్,అక్టోబర్ 25 (సమ సమాజం)::** కెసిఆర్ కుటుంబ దుర్మార్గపు పాలన నుంచి తెలంగాణను విముక్తి చేయాలనే నా ఆశయం మరో ఐదు వారాల్లో నెరవేరుతుందని భావిస్తున్నానని మునుగోడు మాజీశాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ వ్యతిరేకత తీవ్ర స్థాయిలో ఉందన్నారు. ప్రజలు మార్పును కోరుకుంటున్నట్టు స్పష్టమవుతుందని పేర్కొన్నారు. ఏడాదిన్నర క్రితం తెలంగాణలో అధికార బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా ఎదిగిన బిజెపి, ఆ తర్వాత జరిగిన రాజకీయ పరిణామాల్లో కొంత డీలా పడిందన్నారు. ఇప్పుడు తెలంగాణ ప్రజలు అధికార బీఆర్ఎస్ కు ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్‌ను భావిస్తున్నానని తెలిపారు. అందుకే నేను కూడా తెలంగాణ ప్రజల ఆలోచనలకు అనుగుణంగా వ్యవహరించాలని నిర్ణయించుకున్నానన్నారు.

4వ పేజీలో...



# కెసిఆర్ మళ్లీ గెలిస్తే జాబ్ క్యాలెండర్

## బిఆర్ఎస్‌లోకి వలసల పర్వం ❑ కండువాకప్పి ఆహ్వానించిన కెటిఆర్

**హైదరాబాద్, అక్టోబర్ 25 (సమ సమాజం):** కేసీఆర్‌ను మూడోసారి గెలిపిస్తే తాము కచ్చితంగా జాబ్ క్యాలెండర్‌ను అమలు చేస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీ రామారావు అన్నారు. ఒక్క అవకాశం ఇవ్వమంటున్న కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. కొంతమంది పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ నేతలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... కేసీఆర్ ఇచ్చే ఇరవై నాలుగు గంటల విద్యుత్ కావాలా? రేవంత్ రెడ్డి చెప్పిన మూడు గంటల విద్యుత్ కావాలా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌ను తెలంగాణ ప్రజలు తమ ఇంటి పార్టీగా భావిస్తున్నారన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఒక్కో సమస్యను పరిష్కరిస్తూ వస్తున్నామన్నారు. విద్యుత్, నీళ్లు... ఇలా ఒక్కో అంశాన్ని పరిష్కరిస్తున్నామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో ఉమ్మడి కరీంనగర్ జిల్లా పచ్చగా మారిందన్నారు. రైతు బంధు కింద రైతుల ఖాతాల్లో రూ.73వేల కోట్లు జమ చేశామన్నారు. తాము

4వ పేజీలో...

# ప్రచారంలో పదనిసలు

## బిఆర్ఎస్ వెడ్స్ బిజెపి


### వినూత్నంగా పెళ్లి కార్డు




**హైదరాబాద్,అక్టోబర్ 25 (సమ సమాజం):** ఎన్నికల ముందు చ ఇత్రవిచాత్రాలు మామూలే. ఎదుటి వారిని ఆత్మరక్షణలో పడేయం సర్వసాధారణం. తాజాగా అలాంటిదే ఒకటి ఇప్పుడు అందరినీ

4వ పేజీలో...


# ఈసి నేషనల్ ఐకాన్‌గా బాలీవుడ్ స్టార్



**న్యూఢిల్లీ, అక్టోబర్ 25 (సమ సమాజం):** ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ (ఈసీ) కీలక నిర్ణయం తీసుకుంది. బాలీవుడ్ నటుడు రాజ్‌కుమార్ రావును తన నేషనల్ ఐకాన్‌గా నియమించనుంది. ఈ క్రమంలో గురువారం జరిగే ఓ కార్యక్రమంలో ఈసీ లాంఛనంగా ఆయన

4వ పేజీలో...

# బిజెపిలో పరిణామాలతో నేతల్లో ఆందోళన




- పార్టీ అభ్యర్థుల జాబితాలో కానరాని సీనియర్లు
- బిఆర్ఎస్,కాంగ్రెస్ దూసుకుపోతున్నా పట్టించుకోని వైనం

**హైదరాబాద్,అక్టోబర్ 25 (సమ సమాజం):** తెలంగాణ రాజకీయాలు వేడెక్కాయి. రాష్ట్రంలో పరిణామాలు మారిపోతున్నాయి. అధికార బీఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్ పోటాపోటీగా ప్రచారం నిర్వహిస్తున్నాయి. గెలుపు తమదంటే తమదన్న రీతిలో సవాళ్లు విసురుతున్నాయి. బిఆర్ఎస్ కూడా కాంగ్రెస్ తమ ప్రత్యర్థి అని చెబుతోంది. మొత్తంగా ఇప్పుడు బిజెపి సైడ్ అయ్యింది ఎప్పుడేం జరుగుతోందో అంతుచిక్కని పరిస్థితి ఆ పార్టీలో నెలకొంది. ఈసారి బీఆర్ఎస్-కాంగ్రెస్ పార్టీలో హోరాహోరీగా

4వ పేజీలో...

# నేడు మునుగోడుకు సీఎం కేసీఆర్

## ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్

**నల్లగొండ, అక్టోబర్ 25 (సమ సమాజం):** జిల్లాలోని మునుగోడులో రేపు జరగనున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను పకలెక్టర్ ఆర్‌వీ కర్ణన్ , ఎస్పీ అపూర్వ రావుతో కలిసి పరిశీలించారు. హెలిప్యాడ్, బందోబస్త్ చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు ఉండొద్దన్నారు. మునుగోడులో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద పరిస్థితిని సమీక్షించారు. అలాగే పలు వాహనాల తనిఖీలను పరిశీలించారు. ఎన్నికలు సమీస్తున్న తరుణంలో ప్రతి క్షణం అప్రమత్తంగా ఉండాలని, తనిఖీలను ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు.



# ప్రతీ అంశాన్ని రాజకీయం చేయడం దుర్మార్గం

## కెసిఆర్ హయాంలోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంది

### మేడిగడ్డ బ్యారేజీపై కావాలనే బురద జల్లుతున్నారు : శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



**నల్లగొండ,అక్టోబర్ 25 (సమ సమాజం):** ప్రతీ అంశాన్ని రాజకీయం చేయడమే కాంగ్రెస్ పార్టీ పని అని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. మేడిగడ్డ బ్యారేజీ అంశంలో కూడా జరుగుతున్నదని

4వ పేజీలో...

# బిఆర్ఎస్, బిజెపిలది ఒకటే బంధం: నారాయణ



**హైదరాబాద్, అక్టోబర్ 25 (సమ సమాజం):** తెలంగాణ రాజకీయాలపై సీపీఐ నారాయణ ఆసక్తికర కామెంట్స్ చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలు అమలు చేయలేక పోయినందుకు బీఆర్ఎస్ నేతలు ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలన్నారు. బీఆర్ఎస్.. బీజేపీకి పరోక్షంగా సహకరిస్తోందన్నారు. బీఆర్ఎస్‌పై కొట్లాడిన బండి సంజ య్‌ని బీజేపీ రాష్ట్ర చీఫ్ పదవి

4వ పేజీలో...

# వెలుగులోకి 8 కొత్త వైరస్‌లు?!

## మరోసారి ప్రపంచాన్ని భయపెడుతున్న చైనా

**న్యూఢిల్లీ,అక్టోబర్ 25 (సమ సమాజం):** కరోనా మహమ్మారి సృష్టించిన అలజడి ఎలాంటిదో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. కంటికి కనిపించని ఈ మాయదారి వైరస్ యావత్ ప్రపంచాన్ని ఉలిక్కిపడేలా చేసింది. సమాజం మొత్తం స్థంభించిపోయింది. అన్ని రంగాలపై ప్రభావం చూపిన కోవిడ్19 వైరస్ చైనాలో వెలుగులోకి వచ్చిన విషయం ప్రపంచానికి తెలిసిందే. అయితే తాజాగా ఓ వార్త మరోసారి ప్రపంచాన్ని భయపెడుతోంది. చైనాకు చెందిన శాస్త్రవేత్తలు హైనాన్‌లో ఎనిమిది కొత్త వైరస్‌లను గుర్తించారు. ఇప్పుడీ వార్త అలజడి

4వ పేజీలో...

# రేవంత్‌రెడ్డి వల్ల నాకు ప్రాణహాని ఉంది

## డిజిపికి ఫిర్యాదు చేసిన విజయ్‌కుమార్



**హైదరాబాద్,అక్టోబర్ 25 (సమ సమాజం):** టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వల్ల తనకు ప్రాణహాని ఉందని రాష్ట్ర డీజీపీ అంజనీ కుమార్‌కు టీ పీసీసీ ప్రచార కమిటీ సభ్యులు కురువ విజయ్ కుమార్ ఫిర్యాదు చేశారు. డీజీపీకి ఫిర్యాదు చేసిన అనంతరం విజయ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. తమ ఫిర్యాదుపై డీజీపీ సానుకూలంగా స్పందించారు. తక్షణమే విచారణ జరిపిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కోసం 15 ఏండ్లుగా అహర్నిశలు పని చేసిన తనను కాదని, నిన్నమొన్న పార్టీలో చేరిన వ్యక్తికి గద్వాల టికెట్ ఇచ్చారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే టికెట్లను డబ్బులకు, భూములకు అమ్ముకుంటున్నారని తెలిపారు. ఎమ్మెల్యే టికెట్ల విషయంలో రేవంత్ రెడ్డి డబ్బులు తీసుకోకపోతే.. భాగ్యలక్ష్మి ఆలయంలో ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి అక్రమ ఆస్తులపై విచారణ జరపాలని ఈడీకి ఫిర్యాదు

4వ పేజీలో...

# నర్సాపూర్‌పై వీడిన ఉత్కంఠ

## నర్సాపూర్ బిఆర్ఎస్ అభ్యర్థిగా సునీత

### మెదక్ ఎంపిగా మదన్ రెడ్డి పోటీ

### మార్పును ప్రకటించిన సిఎం కెసిఆర్



**హైదరాబాద్,అక్టోబర్ 25 (సమ సమాజం):** :నర్సాపూర్ అభ్యర్థి ఎంపికపై గత కొద్దిరోజులుగా బీఆర్ఎస్‌లో సాగుతున్న ఉత్కంఠకు తెరపడింది. సీఎం కేసీఆర్ ఒకేసారి 115 మంది అభ్యర్థులు ప్రకటించారు. కానీ కొన్ని సీట్లను పెండింగ్‌లో

4వ పేజీలో...

# బంగారం ధరలపై యుద్ధ ప్రభావం

## మరింత పైకి ఎగబాకుతున్న ధరలు



4వ పేజీలో...

# పంజాబ్ ముఖ్యమంత్రిపై నవజ్యోత్ సింగ్ సిద్ధూ సంచలన ఆరోపణలు

**పంజాబ్,అక్టోబర్ 25 (సమ సమాజం):** పంజాబ్‌లోని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వంపై కాంగ్రెస్ నాయకుడు నవజ్యోత్ సింగ్ సిద్ధూ సంచలన ఆరోపణలు చేశారు. పంజాబ్ రాష్ట్రానికి చెందిన అనేక సమస్యలపై ఆప్ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారు. ప్రజల దృష్టిని వాస్తవ సమస్యల నుంచి మళ్లించేందుకే ప్రభుత్వం సట్లెజ్ యమునా లింక్ కాలువ సమస్యకు ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. జలంధర్‌లో ఏర్పాటు చేసిన మీడియ సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రజలు తమ స్వలాభం కోసం వ్యవస్థను మార్చుకోవడం దారుణమన్నారు. ఆ వ్యవస్థ రాష్ట్రాన్ని వెనుకకు నెట్టివేసిందన్న ఆయన, అందుకే నేటికీ వాస్తవ సమస్యల నుండి దృష్టి మరల్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు.పంజాబ్‌లో 80 శాతం నీరు డార్క్ జోన్‌లో ఉందని, రాష్ట్రంలో తక్కువ నీరు ఉందని, అయితే తమ వద్ద ఉన్న నీటిని ఆదా చేసేందుకు ప్రభుత్వం ఏమీ చేయడం లేదని సిద్ధూ మండిపడ్డారు. తాగునీరు దొరకని విధంగా నీటి సమస్య పెరిగిందన్న ఆయన.. పంజాబ్‌లో నీటి కొరత తీర్చడంలో ఆప్ సర్కార్ పూర్తిగా విఫలమైందన్నారు. గత పదేళ్లలో వర్షపాతం 30 శాతం తగ్గిందన్న సిద్ధూ.. ముఖ్యమంత్రికి జనం బాధలు పట్టడం లేదని విరుచుకుపడ్డారు. పంజాబ్ రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో తాగునీరు కూడా లేదని, ఉన్న నీటిని ఎలా నిర్వహించాలనేదే అసలు సమస్య అని కాంగ్రెస్ నేత సిద్ధూ అన్నారు. ప్రజలకు తాగేందుకు అందుబాటులో ఉండాల్సిన కాలువ నీటిని కలుషితం చేశారని ఆరోపించారు. పంజాబ్‌లోని బియాస్, సట్లెజ్ నది సంగమం హరికే బ్యారేజీ వద్ద %ూ% గ్రేడ్ కాలువ నీరు త్రాగడానికి సరిపోతుంది. ఇప్పుడు అది %జ% గ్రేడ్‌కు మారింది. ఇప్పుడు రోపర్ కాలువ నీరు మాత్రమే తాగడానికి ఉపయోగపడుతుందన్నారు.పంజాబ్ ప్రభుత్వం విద్యుత్ యూనిట్ రూ.17 నుంచి రూ.20కి కొనుగోలు చేస్తోందని ఆరోపించారు. పీఎస్‌పీసీఎల్‌కు తనఖా పెట్టి ప్రజలకు విద్యుత్ అందిస్తున్నారని సిద్ధూ మండిపడ్డారు. రైతులు పండించిన పంటలకు సరైన మార్కెట్ ధర దొరకడం లేదన్నారు. మద్యం ద్వారా ఆదాయం సమకూరుతుందన్న చర్చ జరిగినా అక్రమ మద్యం విక్రయాలు పెరిగిపోయాయని ఆరోపించారు. పంజాబ్ సమస్యలపై మాట్లాడేందుకు ఎవరూ సిద్ధంగా లేరన్న ఆయన.. పంజాబ్‌లో రాజకీయ నాయకులు, పోలీసులు, స్మగ్లర్ల మధ్య అనుబంధం ఉందని ఆరోపించారు. అక్రమ దందాలను సర్కార్ వెంటనే ఛేదించాలని సిద్ధూ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యా విధానం ఎక్కడ ఉందని పంజాబ్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు సిద్ధూ ప్రశ్నించారు. యువత పంజాబ్‌లోని గ్రామాల్లో నివసించకుండా పచ్చని పచ్చిక బయళ్ల కోసం దేశం విడిచి వెళ్ళే ఆందోళనకర పరిస్థితి నెలకొందన్నారు. భారతదేశాన్ని విడిచిపెట్టకుండా నిరోధించడానికి బలమైన విధానాన్ని రూపొందించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల కొరత లేదని, మౌలిక సదుపాయాలు పటిష్టంగా ఉన్నాయని ప్రభుత్వం చెబుతోంది. అయితే వారు విదేశాలకు వెళ్లకుండా నిరోధించడానికి, ప్రభుత్వం వారికి గౌరవప్రదమైన ఆదాయాన్ని ఇవ్వాలని కోరారు సిద్ధూ.

# బీజేపీలో వేములవాడ టికెట్ గొడవ





పార్టీ పెద్దలతో విద్యాసాగర్ రావు భేటీ

**హైదరాబాద్,అక్టోబర్ 25 (సమ సమాజం):** తెలంగాణ భారతీయ జనతా పార్టీ(బీజేపీ) రెండో జాబితాపై కసరత్తు కొనసాగుతోంది. తెలంగాణ ఎన్నికల కోసం 52మందితో బీజేపీ తొలి జాబితా విడుదల చేసిన సంగతి తెలిసిందే.. కానీ విడుదలైన మర్నాటి నుంచే అసంతృప్తులు మొదలయ్యాయి. అలకలు, కన్నీళ్లు కూడా కనిపిస్తున్నాయి. ఎవరో కాదు.. బండి సంజయ్ కూడా లిస్ట్‌పై అసంతృప్తిగా ఉన్నట్లు సమాచారం. ఆయనకు కరీంనగర్‌లో చోటు దక్కినా, తన అనుకున్నవాళ్లకు కొన్ని టికెట్లు కూడా ఇప్పించుకోలేక పోయినట్లు సంజయ్ ఆవేదనలో ఉన్నట్లు సమాచారం. ఇక మాజీ ఎంపీ వివేక్ అయితే టికెట్ల విషయంలో ఎక్కడా తనను పరిగణనలోకి తీసుకోలేదని చిన్నబుచ్చుకున్నట్లు తెలుస్తోంది. వేములవాడలో బీజేపీ టికెట్ కోసం ఇద్దరు అభ్యర్థుల మధ్య టికెట్ కోసం కోల్డ్ వార్ కొనసాగుతోంది. మాజీ జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ తుల ఉమ, మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు తనయుడు డాక్టర్ వికాస్ మధ్య టికెట్ వార్ ఇప్పుడు హైదరాబాద్ స్టేట్ ఆఫీసుకు చేరింది. తన కుమారుడికి వేములవాడ టికెట్ ఇవ్వాలంటూ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ప్రకాష్ జవదేకర్, సునీల్ బన్సల్‌ను మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు కలిశారు. వేములవాడ సీటుపై చర్చలు జరిపినట్లుగా తెలుస్తోంది. వేములవాడ అసెంబ్లీ సీటును వికాస్ రావుకే ఇవ్వాలంటూ విద్యాసాగర్ రావు ఒత్తిడి తెస్తున్నట్లుగా సమాచారం. మరోవైపు, తుల ఉమ కోసం ఈటెల రాజేందర్ పట్టుపడుతున్నారు. ఇప్పటికే బీజేపీ కార్యాలయంలో వేములవాడ టికెట్టు కోసం దరఖాస్తు చేసుకున్నారు తుల ఉమ. వేములవాడలో ఇప్పటికే తుల ఉమ ప్రచారం మొదలు పెట్టారు. బీజేపీ ఆశావహ అభ్యర్థిగా టిక్కెట్ కోసం ప్రయత్నం చేస్తున్న తుల ఉమ ప్రచార కార్యక్రమానికి పోస్టర్లతో శ్రీకారం చుట్టారు. కేసీఆర్ పాలనను టార్గెట్ చేస్తూ విమర్శనాస్త్రాలను సంధించారు. వేములవాడలో పాగా వేసే క్రమంలో 'సాలు దొర %--% సెలవు దొర' అంటూ పోస్టర్లను కూడా రిలీజ్ చేశారు తుల ఉమ. వేములవాడ అభివృద్ధికి తనతో కలిసి రావాలని పిలుపునిచ్చారు.దీంతో మొదటి జాబితాలో వేములవాడ టికెట్‌ను బీజేపీ ఖరారు చేయలేదు. ఇక వికాస్ రావు కు బండి సంజయ్ మద్దతు ఇస్తుంటే%ా% తుల ఉమకు ఈటల మద్దతు ఇస్తున్నారు. మరోవైపు మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు కూడా రంగం లోకి దిగారు. తనయుడు వికాస్‌కు టికెట్ కోసం ఆయన కూడా ప్రయత్నం చేస్తున్నారు. ఈటల రాజేందర్ మాత్రం తుల ఉమకు ఇవ్వాలని పట్టుబడుతున్నారు. రెండుమూడు రోజుల్లో రెండవ జాబితా ప్రకటించే అవకాశం ఉంది. అప్పుడే ఈ పంచాయితీ తేలేలా ఉంది. అయితే ఈ టికెట్ పెండింగ్ పెట్టడంతో బండి సంజయ్ నారాజ్ అయినట్లు సమాచారం.

# పాట్నాలో దసరా సంబరాల్లో అపశృతి

## పూజా మండపం వద్ద తొక్కిసలాట.. ముగ్గురు మృతి

**పాట్నా,అక్టోబర్ 25 (సమ సమాజం):** దసరా ఉత్సవాల్లో అపశ్రుతి చోటుచేసుకుంది. దుర్గా పూజ మండపం వద్ద జరిగిన తొక్కిసలాటలో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా.. పది మందికిపైగా గాయపడ్డారు. మృతుల్లో ఇద్దరు మహిళలు, ఓ చిన్నారి ఉన్నారు. బీహార్‌లోని గోపాల్‌గంజ్ జిల్లాలో సోమవారం (అక్టోబర్ 23) రాత్రి ఈ ఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బీహార్‌లో ప్రతి దసరాలకు దేవి నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తారు. తాజాగా ఆ రాష్ట్రంలోని రాజా దళ్ ప్రాంతంలో దుర్గా పూజ వేడుకలు పెద్ద ఎత్తున నిర్వహించారు. అయితే రాజా దళ్ దుర్గా పూజ పండల్ వద్ద ఏర్పాటు చేసిన మండపం వద్ద అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున గుమికూడారు. ఒక్కసారిగా భక్తులు ముందుకు రావడంతో మండపం వద్ద తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో అయిదేళ్ల బాలుడితో సహా ఇద్దరు మహిళలు ప్రాణాలు కోల్పోయారు. మరో పది మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు గాయపడిన క్షతగాత్రులను పండల్-హాపర్లను సదర్ ఆసుపత్రిలో చేర్పించారు. దీనిపై గోపాల్ గంజ్ ఎస్పీ స్వర్ణ ప్రభాత్ మాట్లాడుతూ.. సోమవారం రాత్రి 8.30 గంటల ప్రాంతంలో రాజాదలళ్ పూజా పండల్ గేటు దగ్గర తొక్కిసలాట జరిగింది. అదే సమయంలో భక్తులు ప్రసాదం కోసం బారులు తీరడంతో ఒక్కసారిగా జనం ఎగబడ్డారు. ఈ క్రమంలో ఓ బాలుడు కిందపడి పోయాడు. బాలుడిని కాపాడేందుకు ఇద్దరు మహిళలు ప్రయత్నించారు. దీంతో జనాల కాళ్ల కింద పడి బాలుడితో సహా ఇద్దరు మహిళలకు ఊపిరాడక నలిగిపోయారు. అప స్మారక స్థితిలో ఉన్న మహిళలను ఆసుప్రతికి తరలిస్తుండగా మార్గం మధ్యలో వారు మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసు బృందం సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనలో మరో 10కి పైగా గాయపడ్డారు. వారిని సదర్ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్పీ స్వర్ణ ప్రభాత్ తెలిపారు. అయితే పూజా పందల గేటు వద్ద భక్తుల రద్దీని నియంత్రించేందుకు మండపం వద్ద ఎలాంటి భద్రతా చర్యలు చేపట్టకపోవడం వల్లనే తొక్కిసలాటకు దారితీసిందని పోలీసు అధికారులు తెలిపారు.

# నేను బీజేపీకి రాజీనామా చేయ్యను

## రాజగోపాల్ రెడ్డి గురించి నాకు తెలియదు

## మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి వెల్లడి



**హైదరాబాద్,అక్టోబర్ 25 (సమ సమాజం):** నేను బీజేపీకి రాజీనామా చేయ్యనని.. రాజగోపాల్ రెడ్డి గురించి నాకు తెలియదని మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి సంచలన వ్యాఖ్యలు చేశారు.'నేను బీజేపీకి రాజీనామా చేయడం లేదు' అని బీజేపీ నేత, మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో బీజేపీ సీనియర్ నేత, ప్రస్తుత హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ నిర్వహించిన 'అలై బలై' కార్యక్రమానికి వివేక్ హాజరయ్యారు. ఈ నేపథ్యంలో విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా ఆయన ఈ విధంగా చెప్పారు. నేను పార్టీ మారతానంటూ చాలా రోజులుగా ప్రచారం జరుగుతోంది. బీజేపీ అభ్యర్థిగా ఆయన పెదపడల్లి పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేయనున్నారు. నేను బీజేపీకి రాజీనామా చేయడం లేదు. నేను ఇప్పుడే దత్తాత్రేయ ఆలయ బలై కార్యక్రమంలో పాల్గొన్నాను. అక్కడితో ఆగకుండా కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరడంపై విలేకరులు అడిగారు. దీనిపై స్పందిస్తూ.. 'నేను పార్టీ మారుతున్నట్లు నెలల తరబడి ప్రచారం జరుగుతోంది. రాజగోపాల్ రెడ్డి రాజీనామా విషయం నాకు తెలియదు. మరోవైపు కాంగ్రెస్‌ను వీడి బీజేపీలో చేరిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బుధవారం మళ్లీ కాంగ్రెస్ గూటికి చేరనున్నారు. ఈ విషయం తనకు తెలియదని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బీజేపీకి రాజీనామా చేయడం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. కోమటిరెడ్డి రాజీనామా నేపథ్యంలో తెలంగాణ బీజేపీకి చెందిన మరో కీలక నేత, మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి కూడా కాషాయ పార్టీకి గుడ్ బై చెప్పనున్నట్లు ప్రచారం జరిగింది. వివేక్ కూడా బీజేపీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరతారని గత కొద్ది రోజులుగా రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున వార్తలు వినిపిస్తున్నాయి. బీజేపీకి రాజీనామా చేయడంపై మాజీ ఎంపీ వివేక్ స్పందించారు. బుధవారం మీడియాతో మాట్లాడిన ఆయన.. తాను పార్టీ మారేది లేదని స్పష్టం చేశారు. నేను పార్టీ మారుతున్నానంటూ కొంతకాలంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. తాను బీజేపీకి రాజీనామా చేయనని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ తరపున పెదపడల్లి లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేయనున్నారు. రాజగోపాల్ రెడ్డి రాజీనామా విషయం తనకు తెలియదన్నారు.

# బిఆర్ఎస్‌లో కొనసాగుతున్న వలసలు

## ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆధ్వర్యంలో భారీగా చేరికలు



**జనగామ,అక్టోబర్ 25 (సమ సమాజం):** బీఆర్ఎస్‌లోకి వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా పాలకుర్తి నియోజకవర్గం పాలకుర్తి మండలం ఏడునూతుల గ్రామానికి చెందిన వడ్డెర సంఘం, కాంగ్రెస్ కు చెందిన పలువురు నాయకులు బుధవారం పాలకుర్తిలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి మంత్రి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో రూపాని ఐలయ్య, రూపాని రాజు, ఇంద్రయ్య, జయబాబూ, లింగన్న, ప్రేమ్ సాగర్, సంపత్, నాగరాజు, వెంకన్న, నరేష్, ఉప్పలయ్య, చైతన్య, నరేష్ తదితరులు ఉన్నారు. వీరంతా ఎంపీపీ ఉపాధ్యక్షుడు వీరస్వామి, రైతు కోర్డినేటర్ పొడిశెట్టి వెంకన్న, ఉపసర్పంచ్ వెలికట్ట సోమన్న, ఈరెంటి సాయి, వెలికట్ట మధు తదితరుల అధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు.మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం పెద్ద మంగ్యా తండాకి చెందిన కాంగ్రెస్ యూత్ నాయకులు 70 మంది మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బుధవారం పాలకుర్తిలో బీఆర్ఎస్‌లో చేరారు. వాళ్లకి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అలాగే తొర్రూరు మండలం చీకటాయ పాలెం గ్రామానికి చెందిన సాధు చంద్రయ్య, తమ్మి మల్లికార్జున్, పల్లె సుమన్, మేర కృష్ణ, పొడిశెట్టి సంపత్, బాలగాని రాజు, పల్లపు యాకయ్య, ఓరుగంటి కుమార్ లు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. జనగామ జిల్లా దేవరుప్పుల మండలం లక్ష్మణ్ తండా, ఎంసీ తండాలకు చెందిన పలువురు మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పాలకుర్తిలో జరిగిన ఓ కార్యక్రమంలో వాళ్లకి గులాబీ కండువాలు కప్పి మంత్రి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో భాస్కర్, లింగ్యా, రెడ్యా, సునీత, విజయ, కవిత, సునీత, సొమ్లా, నాజి, లక్ష్మి, జ్యోతి, సరిత, హెమ్లా తదితరులు ఉన్నారు.

# రాజస్థాన్‌లో అర్థరాత్రి హైడ్రామా..

## బీజేపీ సిట్టింగ్ ఎమ్మెల్యే ఇంటికివెళ్ళిన అశోక్ గెహ్లాట్



**రాజస్థాన్,అక్టోబర్ 25 (సమ సమాజం):** అసెంబ్లీ ఎన్నికల వేళ రాజకీయ వాతావరణం మరింత వేడెక్కుతుంది. ఏకంగా ప్రతిపక్ష పార్టీ అసమ్మతి నేతల ఇంటికి స్వయాన ముఖ్యమంత్రి వెళ్ళడం సంచలనం సృష్టిస్తోంది. రాజస్థాన్‌లో భారతీయ జనతా పార్టీ తన అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. అయితే సూర్‌సాగర్ సిట్టింగ్ ఎమ్మెల్యే సూర్యకాంత వ్యాస్‌కు ఈసారి టిక్కెట్ దక్కలేదు. ఈ విషయం తెలుసుకున్న రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ రంగంలోకి దిగారు. బీజేపీని టార్గెట్ చేస్తూ.. తనను పొగిడిన ఎమ్మెల్యేల టిక్కెట్లను ప్రత్యర్థి పార్టీ కొల్లగొట్టిందని అరోపించారు. అదే సమయంలో అర్ధరాత్రి 12.30 గంటలకు అశోక్ గెహ్లాట్ స్వయంగా అసమ్మతి బీజేపీ నేత సూర్యకాంత వ్యాస్ ఇంటికి చేరుకున్నారు. అర్ధరాత్రి 12.15 గంటలకు రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ బీజేపీ ఎమ్మెల్యే సూర్యకాంత వ్యాస్ ఇంటికి చేరుకుని ఆమెను కలిశారు. ఈసారి బీజేపీ తమ అభ్యర్థుల జాబితా నుండి సూర్యకాంతను తప్పించింది. దీనిపై అశోక్ గెహ్లాట్ విచారం వ్యక్తం చేశారు. సూర్‌సాగర్ బీజేపీ ఎమ్మెల్యే సూర్యకాంత వ్యాస్‌ను కలిసేందుకు సీఎం గెహ్లాట్ వచ్చినప్పుడు.. తన సోదరుడు తనను పొగిడాడని, అందుకే బీజేపీ తనకు ఈసారి టికెట్ ఇవ్వలేదని సూర్యకాంత సీఎం అశోక్ గెహ్లాట్ దృష్టికి తీసుకువచ్చారు. మరోవైపు ఇప్పటి వరకు సూర్‌సాగర్ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిని నిలబెట్టలేదు. రాజస్థాన్‌లోని సూర్‌సాగర్ సీటుపై కాంగ్రెస్ ఇంకా సస్పెన్స్ కొనసాగుతూనే ఉంది. అభ్యర్థి పేరును ప్రకటించకపోవడంతో సీఎం సూర్యకాంత భేటీ మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. ఏది ఏమైనా భారతీయ జనతా పార్టీకి కంచుకోట అయిన సూర్‌సాగర్‌ను కాంగ్రెస్ గెలవడం అంత తేలికైన విషయం కాదంటున్నారు రాజకీయ విశ్లేషకులు. 2003 నుంచి ఇక్కడ భారతీయ జనతా పార్టీ అభ్యర్థులే విజయ ధంకా మోగిస్తూ వస్తున్నారు. ఇది మాత్రమే కాదు, బీజేపీ ఎమ్మెల్యే సూర్యకాంత వ్యాస్ ఇక్కడ నుండి మూడు సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 20 ఏళ్లుగా ఇక్కడ కాంగ్రెస్ గెలవలేకపోయింది. అయితే, ఇప్పుడు సూర్యకాంత వ్యాస్‌కు టికెట్ ఇవ్వకపోవడం బీజేపీకి కాస్త ఇబ్బందిని కలిగిస్తుంది. ఇదిలా ఉండగా, బీజేపీ, కాంగ్రెస్ ఎమ్మెల్యేల ఇంటికి సీఎం గెహ్లాట్ స్వయంగా రావడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సారి ఎలాగైనా సూర్‌సాగర్ స్థానాన్ని కాంగ్రెస్ ఖాతాలో వేసందుకు పావులు కదుపుతున్నారు ముఖ్యమంత్రి గెహ్లాట్. చూడాలి మరీ.. వచ్చే ఎన్నికల నాటికి రాజకీయ సమీకరణాలు మారి.. సూర్‌సాగర్ స్థానం ఎవరికి దక్కుతుందో..!

# కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు

## పార్టీకి సైన్యంలా కార్యకర్తలు పనిచేస్తున్నారన్నారు

## జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి



**జనగామ,అక్టోబర్ 25 (సమ సమాజం):** జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి(జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. నియోజకవర్గంలోని పార్టీ కార్యకర్తలను ఆయన కలుసుకుంటున్నారు. మంగళవారం జనగామ బతుకమ్మ కుంటలో జరిగిన దసరా వేడుకల్లో పాల్గొన్న ఆయన ఇవాళ నియోజకవర్గ కేంద్రంలోని సిద్దిపేట వైపు ఉన్న ఉషోదయ ఫంక్షన్ హాల్ లో చేర్యాల, కొమురవెల్లి మండల పార్టీ అధ్యక్షులు, మండల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ సర్కారు చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని ఆయన కార్యకర్తలతో పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని ఆయన తెలిపారు. కార్యకర్తలే పార్టీ బలం అన్నారు. ఏ పార్టీకి లేనంత కార్యకర్తలున్న పార్టీ బీఆర్ఎస్ అని గర్వంగా చెప్పుకుంటామన్నారు. క్రమశిక్షణ గల బీఆర్ఎస్ పార్టీ సైనికులు క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం అయ్యేలా ఎంతో కృషి చేస్తున్నారని కితాబు ఇచ్చారు.



# గాలికి వచ్చి వెళ్లేవాడిని కాను.. బీజేపీలోనే కొనసాగుతా

## బీజేపీ నేత మర్రి శశిధర్ రెడ్డి స్పష్టీకరణ

**హైదరాబాద్, అక్టోబర్ 25 (సమ సమాజం):** కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పార్టీ మారడం దురదృష్టకరమని బీజేపీ నేత మర్రి శశిధర్ రెడ్డి పేర్కొన్నారు. ఆయనకు బీజేపీ ఎంతో ప్రాధాన్యత ఇచ్చిందని ఆయన వెల్లడించారు. కాంగ్రెస్ ప్రత్యామ్నాయం అని భావించి కొందరు అటు వైపు వెళ్తున్నారని.. కానీ, భవిష్యత్ లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. నేను కూడా పార్టీ మారుతున్నానని ప్రచారం జరుగుతోందని తెలిపిన ఆయన.. తాను గాలికి వచ్చి వెళ్లేవాడిని కానన్నారు. బీజేపీలోనే కొనసాగుతానని మర్రి శశిధర్‌రెడ్డి స్పష్టం చేశారు. బీజేపీకి చెందిన కీలక నేత, మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈ మేరకు బుధవారం ఉదయం ఓ ప్రకటన విడుదల చేశారు. తిరిగి కాంగ్రెస్ గూటికి చేరుతున్నట్లు ప్రకటించారు. కేసీఆర్‌ను గద్దె దించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రకటించారు. బీఆర్ఎస్‌కు బీజేపీ ప్రత్యామ్నాయం అనుకుని ఆ పార్టీలో చేరారని, కానీ ఇప్పుడు బీఆర్ఎస్‌కు కాంగ్రెస్ ప్రత్యామ్నాయంగా మారడంతో తిరిగి కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పార్టీ మారడంపై బీజేపీ నేత మర్రి శశిధర్ రెడ్డి స్పందించారు.

# బీఆర్ఎస్ గెలుపుకోసం సమిష్టిగా కృషి చేయాలి

## నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**నల్లగొండ,అక్టోబర్ 25 (సమ సమాజం):** బీఆర్ఎస్‌లోకి చేరికల పరంపర జోరుగా కొనసాగుతున్నది. అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఆకర్షుతులై వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్ పార్టీలో స్వచ్ఛందంగా చేరుతున్నారు. తాజాగా.. కేతపల్లి మండలం చీకటిగుడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నుండి 100 మంది రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్టీలో చేరిన వారికి తగిన గుర్తింపు, గౌరవం ఉంటుందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపుకోసం అందరూ కలిసి కట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో మండల యూత్ కాంగ్రెస్ నాయకులు బుద్దే గణేష్, మాజీ వార్డు మెంబర్ కోట సైదయ్య, ఎగ్గేడి సత్యనారయణ, యగ్గిడి వినోద, బుద్దే సురేష్, బుద్దే మధు, నవీన్, ఏనాసు రాకేష్, బర్రి సాయి, కోట రాఘవేందర్, ఆలుదాసు సైదులు, సాదే నవీన్, కోట నవీన్, వెంబటి బక్కయ్య, వడ్డే సతీష్, కోట పూర్ణ చందర్ రావు, సల్లోజు జానకమ్మ, గున్న స్వాతి, కోట పద్మ తదితరులు ఉన్నారు.త

# ఈసి నేషనల్ ఐకాన్‌గా బాలీవుడ్ స్టార్



(మొదటి పేజీ తరువాయి)నియామకం చేపట్టనుంది. వచ్చే నెలలో జరగనున్న ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో దాదాపు 16 కోట్ల మందికి పైగా ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. తెలంగాణలో నవంబర్ 30న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనుండగా, మధ్యప్రదేశ్‌లో నవంబర్ 17న రాజస్థాన్‌లో నవంబర్ 25న పోలింగ్ జరగనుంది. చత్తీస్‌ఘఢ్‌లో నవంబర్ 7, నవంబర్ 17న రెండు దశల్లో పోలింగ్ జరగనుండగా, మిజోరాంలో నవంబర్ 7న పోలింగ్ జరుగుతుంది. ఇక డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటిస్తారు. 2024 సార్వత్రిక ఎన్నికల ముందు జరిగే అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. సాధారణ ఎన్నికలకు ముందు జరగనున్న ఈ అసెంబ్లీ ఎన్నికలను అన్ని పార్టీలు సెమీ ఫైనల్స్‌గా పరిగణిస్తున్నాయి.

# పిచ్చి తుగ్లక్ డిజైన్?తో ప్రాజెక్ట్ నిర్మించారు

**కాళేశ్వరం ప్రాజెక్ట్? భవిష్యత్ ప్రశ్నార్ధకంగా మారింది ● ఫాంహౌస్‌కు నీళ్లు తీసుకెళ్లడంలో మాత్రమే కేసీఆర్ విజయం సాధించారు ● వ్యయం లక్ష 30 వేల కోట్లకు పెంచి దోచుకున్నారు ● బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్?రెడ్డి**

**హైదరాబాద్, అక్టోబర్ 25 (సమ సమాజం):** కాళేశ్వరం ప్రాజెక్ట్? భవిష్యత్ ప్రశ్నార్ధకంగా మారిందని.. కేసీఆర్? ఫామ్? హౌస్?లో ఉన్న భూములకు నీళ్లు ఇచ్చేందుకు మాత్రమే విజయం సాధించిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్?రెడ్డి మండిపడ్డారు. నవంబర్? 1న బీజేపీ మిగిలిన సీట్ల విషయంలో చర్చ జరుగుతుందని తెలిపారు. రూ.లక్ష కోట్లకు పైగా నిధులు పెట్టి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు భవిష్యత్ ప్రశ్నార్ధకంగా మారిపోయిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్?రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. రూ.30 వేల కోట్లతో అయిపోయే దానికి లక్ష 30 వేల కోట్లకు పెంచి దోచుకున్నారని ఆరోపించారు. పిచ్చి తుగ్లక్ డిజైన్?తో నిర్మించారని ధ్వజమెత్తారు. అధికారుల నోళ్లు నొక్కి కేసీఆర్ ఇష్టానుసారంగా కట్టిన ప్రాజెక్ట్? అని విమర్శించారు. కేసీఆర్ ఫామ్ హౌస్ భూములకు నీళ్లు ఇచ్చేందుకు మాత్రమే విజయం సాధించారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ చేతకానితనాన్ని కప్పి పుచ్చుకునేందుకే.. దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని కిషన్?రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్యామ్?కి సంబందించిన అన్ని అంశాలపై పూర్తి స్థాయిలో దర్యాప్తు జరిపించాలని డిమాండ్? చేశారు. ఈ విషయంపై కేసీఆర్ రాజీనామా చేయాలని అన్నారు. ప్రాజెక్ట్? విషయంలో న్యాయ విచారణకు కేసీఆర్ సిద్ధమా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రాజెక్టులపై కేంద్రం అజమాయిషీ ఉండదని కిషన్?రెడ్డి స్పష్టం చేశారు. సూపర్ ఇంజనీర్?గా మారి నాణ్యత ప్రమాణాలు పట్టించుకోకుండా కేసీఆర్ ఆదర బాదరాగా ప్రాజెక్టును నిర్మించారని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును టూరిజం హబ్?గా చూపించుకోవడం కోసమే కేసీఆర్ ఉపయోగించుకున్నారని ధ్వజమెత్తారు. మేడిగడ్డ ప్రాజెక్ట్ విషయంలో కేసీఆర్, ఆయన కుటుంబం ఎందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు. డ్యామ్ భద్రత కోసమే కమిటీ పర్యటన జరుగుతుందని తెలిపారు. డ్యామ్ సేఫ్టీ కమిటీ అడిగిన వివరాల్లో అరకొర సమాచారమే ఇస్తున్నారని మండిపడ్డారు. ప్రాజెక్టులో మళ్లీ నీళ్లు నింపగలమా అనే అనుమానాలు ఇంజినీరింగ్ నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారని కిషన్?రెడ్డి తెలిపారు. కాళేశ్వరం నిష్ప్రయోజనంగా మారే ప్రమాదం ఉందనే అనుమానాలు తెలంగాణ ప్రజల్లో ఉన్నాయని వివరించారు. ప్రాజెక్ట్ నిర్మాణం కోసం కేంద్రం సాంకేతిక అనుమతులు కోరితే ఇచ్చిందని.. అంతే తప్ప కేంద్ర ప్రభుత్వ పాత్ర ఏమీ ఉండదనీ స్పష్టం చేశారు. జాతీయ నాయకత్వంతో మాట్లాడిన తర్వాత జనసేనతో పొత్తు అంశంపై స్పష్టత వస్తుంది.

# ప్రతీ అంశాన్ని రాజకీయం చేయడం దుర్మార్గం



ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 స్థానాలను బీఆర్ఎస్ గెలుస్తుందని నమ్మకం వ్యక్తంచేశారు. ప్రస్తుత పరిస్థితులల్లో తనపై కూడా కొన్ని అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారని, వాటిని నమ్మొద్దని సూచించారు. తాను ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ విజయం కోసమే పని చేస్తానని స్పష్టం చేశారు. కొన్ని కారణాల వల్ల కొంతమంది ఎమ్మెల్యేలు తనతో విడిపోవచ్చని, అయినా వారి విజయాన్నే కోరుకుంటున్నాని చెప్పారు. ఉమ్మడి జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో తనకు అభిమానులు,


(మొదటి పేజీ తరువాయి) విమర్శించారు. ప్రకృతి వైపరీత్యాల సమస్యలపై అబాండాలు సరికాదన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే కేసీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని తెలిపారు. కేసీఆర్ విజయం కోసం అందరూ కలిసి పనిచేయాలని సూచించారు. నల్లగొండలోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో మొదటి స్థానంలో ఉందన్నారు. దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. మళ్లీ కేసీఆర్ రావాలని, మూడోసారి ముఖ్యమంత్రి కావాలన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా ప్రజలు కేసీఆర్?నే నమ్ముతారని స్పష్టం చేశారు. మిత్రులు ఉన్నారని.. బీఆర్ఎస్?ని, కేసీఆర్?నే గెలిపించాలని వారందరికి విజ్ఞప్తి చేస్తున్నానని చెప్పారు. ఈ వయస్సులో తాను పార్టీలు మారాల్సిన అవసరం లేదని వెల్లడించారు. పార్టీ ఆదేశిస్తే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తాను కానీ, తన కుమారుడు కానీ పోటీ చేస్తామన్నారు. అంతే కానీ పార్టీ మారేదిలేదని తెలిపారు. అవసరమైతే ఈ పార్టీ నుంచే ఇప్పుడే పోటీచేసే వాడినని చెప్పారు. పక్క పార్టీలోకి వెళ్లి పోటీచేయాల్సిన అవసరం లేదని వెల్లడించారు. కేసీఆర్ మాత్రమే తెలంగాణకు శ్రీరామరక్ష. తెలంగాణ బాగుండాలంటే కేసీఆర్ ఘన విజయం సాధించాలన్నారు.



# కెసిఆర్ మళ్లీ గెలిస్తే జాబ్ క్యాలెండర్

(మొదటి పేజీ తరువాయి) మళ్లీ అధికారంలోకి వచ్చాక జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం ఇస్తామని చెప్పారు. కేసీఆర్ భరోసా కింద పదిహేను కార్యక్రమాలు కొత్తగా చేపడతామన్నారు. పెద్దపల్లి జిల్లాల్లో సాగునీటి బాధ తప్పింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎక్కడ చూసిన పచ్చగా మారింది. ఎన్ని ఛాన్సులు ఇచ్చినా పని చేయని కాంగ్రెస్ పార్టీకి మళ్లీ ఒక్క ఛాన్స్ ఇస్తే ఏం చేస్తారు?. ఖర్గే సొంత రాష్ట్రంలో ఒక్క ఛాన్స్ ఇస్తే ఇప్పుడు కర్ణాటక ఆగమయ్యింది. కర్ణాటకలో కరెంట్ కష్టాలు మొదలయ్యాయి. 5 గంటల కరెంట్ కూడా ఉండట్లేదు. మొసళ్ళు తీసుకెళ్ళి సబ్ స్టేషన్ లో వదిలిపెట్టారు అక్కడి రైతులు. కర్ణాటక గోస మనకు అవసరమా?. కాంగ్రెస్ అధికారం లోకి వస్తే 3 గంటల కరెంట్ ఇస్తారు. దగుల్బాజీ కాంగ్రెస్ చేతికి రాష్ట్రం ఇస్తే అగమవుతాం అని మంత్రి కేటీఆర్ అన్నారు.

# ప్రచారంలో పదనిసలు




(మొదటి పేజీ తరువాయి) తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్–కాంగ్రెస్ మధ్య హోరాహోరీ పోరు తప్పేలా లేదు. ఏ చిన్నపాటి అవకాశం వచ్చినా సరే సువర్ణావకాశంగా మలుచుకుని నేతలు ముందుకెళ్తున్నారు. ఈ క్రమంలో బీజేపీ–బీఆర్ఎస్‌లు రెండూ ఒక్కటే అనే విషయాన్ని జనాల్లోకి తీసుకెళ్లడానికి కాంగ్రెస్ విశ్వప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలో బీజేపీ– బీఆర్ఎస్‌ల లగ్గం పిలుపు పేరుతో కాంగ్రెస్ పార్టీ పెండ్లి కార్డును విడుదల చేసింది. తెలంగాణ అమరవీరుల ఆత్మఘోశ అంటూ కార్డులో పేర్కొంది.తాజాగా కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీలు ఒకటే అనే ప్రచారాన్ని మరింత వినూత్నంగా ముందుకు తీసుకువెళ్తోంది. 'ప్రేమలో బీఆర్ఎస్ – బీజేపీ' అంటూ వెడ్డింగ్ కార్డులను ముద్రించి పంచుతూ ఉంది. కార్డు లోపల లగ్గం వేడుక అని.. రాజకీయ బాగోతమేసే వారి ఇంట ఉంటుందని ప్రచురించారు. కేసీఆర్ ఫామ్ హౌస్‌లో లగ్గం ఉంటుందని ఎద్దేవా చేస్తూ ప్రచురించారు. బీజేపీ, బీఆర్ఎస్ లగ్గం పిలుపు.. తెలంగాణ అమరవీరుల ఆత్మఘోషతో.. ముహూర్తం 2023 సార్వత్రిక ఎన్నికల్లో.. బీఆర్ఎస్, బీజేపీల పెండ్లి, నక్షత్రం: కవితపై కరుణ నక్షత్రంలో, పిలిశెటోళ్లు.. మోదీ, కేసీఆర్, తెలంగాణ మంత్రులు' అని వెడ్డింగ్ కార్డులో ముద్రించారు. అంతేకాకుండా, ఈ వెడ్డింగ్ కార్డులను తెలంగాణ కాంగ్రెస్ ట్విటర్ అధికారిక ఎక్స్‌లో కూడా పోస్ట్ చేశారు. ముందు నుంచి బీఆర్ఎస్ – బీజేపీ రెండు పార్టీలు ఒకటే అని కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేస్తున్న సంగతి తెలిసిందే.

# బిఆర్ఎస్, బిజెపిలది ఒకటే బంధం: నారాయణ

(మొదటి పేజీ తరువాయి)



తొలగించారన్నారు. రాష్ట్రంలో బీజేపీని ఓడించేందుకు పని చేస్తామని సీపీఐ నారాయణ స్పష్టం చేశారు. బిఆర్ఎస్ బిజెపి చేతుల్లో బందీగా మారిం దన్నారు. ఇచ్చిన హామీ లు మరిచారని, కుటుంబ పాలనకు ప్రాధాన్యం ఇస్తున్నారని మండి పడ్డారు.

# బిజెపికి రాజగోపాల్‌రెడ్డి రాజీనామా

(మొదటి పేజీ తరువాయి)



తెలంగాణలో అవినీతి అరాచక నియంతృత్వ కుటుంబ పాలన కు చరమగీతం పాడే శక్తి భారతీయ జనతా పార్టీకే ఉందని భావించి 15 నెలల క్రితం నేను మునుగోడు ఎమ్మెల్యే పదవికి, కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిజెపిలో చేరిన విషయం అందరికి తెలిసిందేనని గుర్తు చేశారు. గత ఏడాది అక్టోబర్ నెలాఖరున మునుగోడు అసెంబ్లీకి జరిగిన ఉప ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిషా, బిజెపి జాతీయ అధ్యక్షులు నడ్డా ఆశీస్సులతో బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి అధికార బీఆర్ఎస్‌ను ఓడించినంత పని చేశానన్నారు. ఒక రాజకీయ యుద్ధం మాదిరిగా జరిగిన మునుగోడు ఉప ఎన్నికల్లో అధికార బీఆర్ఎస్ 100 మంది ఎమ్మెల్యేలు మరో వంద మంది ఇతర సీనియర్ నేతలను ప్రచారంలోకి దింపి వందల కోట్లు ఖర్చు చేసి, భారీ స్థాయిలో అధికార దుర్వినియోగానికి పాల్పడినప్పటికీ స్వల్ప తేడాతో నెగ్గి, నైతికంగా ఓడిందన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో నా విజయం కోసం ప్రయత్నించిన బిజెపి నేతలు కార్యకర్తలు శ్రేయోభిలాషులందరికీ మరోసారి ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. అవినీతిలో మునిగిన కేసీఆర్ సర్కారుపై కేంద్రం చర్యలు తీసుకుంటుందన్న తెలంగాణ ప్రజల కోరిక నెరవేరకపోవడంతో రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు మారుతూ వచ్చాయని తెలిపారు. అధికార బి.ఆర్.ఎస్‌కు ప్రత్యామ్నాయంగా బిజెపి ఎదగలేక పోవడంతో ఆ స్థానంలోకి కాంగ్రెస్ వచ్చిందన్నారు. సకల జనుల పోరాటంతో సాకారమైన ప్రత్యేక తెలంగాణ పదేళ్ల కెసిఆర్ సర్కారు అరాచక పాలనతో గాడి తప్పిందని ఆరోపించారు. అధికార మార్పును కోరుకుంటున్న తెలంగాణ ప్రజల ఆలోచనలకు అనుగుణంగానే నేను కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయించుకున్నానని తెలిపారు. తప్పనిసరి పరిస్థితుల్లోనే బిజెపికి రాజీనామా చేస్తున్నానని తెలిపారు. మునుగోడు ఉప ఎన్నిక ద్వారా నాకు నియంతృత్వ కేసీఆర్ సర్కారుపై యుద్ధం చేసే అవకాశం కల్పించిన బిజెపికి ధన్యవాదాలు తెలిపారు. కెసిఆర్ సర్కారుపై యుద్ధం చేయాలని ప్రోత్సహించిన కేంద్ర మంత్రి అమిత్ షాకు నేను ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు. తెలంగాణ ప్రజల ఆలోచనల మేరకు పార్టీ మారాలని నేను తీసుకున్న నిర్ణయాన్ని బిజెపి పెద్దలు అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నానని చెప్పారు. నాడు కాంగ్రెస్ నుంచి బిజెపిలో చేరినా, నేడు బిజెపి నుంచి కాంగ్రెస్‌లోకి మారుతున్నా లక్ష్యం మాత్రం ఒకటేనని కేసిఆర్ కుటుంబ అవినీతి, అరాచక, అప్రజాస్వామిక పాలన నుంచి రాష్ట్రాన్ని విముక్తి చేయడమే లక్ష్యమన్నారు. నేను ఏనాడూ పదవుల కోసం ఆరాటపడలేదని, తెలంగాణ ప్రయోజనాల పరిరక్షణ కోసమే తపన పడ్డానని పేర్కొన్నారు. నియంత కెసిఆర్ పాలనను అంతమొం దించేందుకు కాంగ్రెస్‌లో చేరుతున్న నన్ను ఆదరించాలని రాష్ట్ర ప్రజలని కోరుతున్నానని తెలిపారు.

# రేవంత్‌రెడ్డి వల్ల నాకు ప్రాణహాని ఉంది




(మొదటి పేజీ తరువాయి) చేశామని, ఈ నేపథ్యంలో ఆయన అనుచరులు తమను భౌతికంగా వేధిస్తున్నారని విజయ్ కుమార్ పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పని చేసి, గత 15 ఏండ్ల నుంచి కాంగ్రెస్ పార్టీ కోసం పని చేస్తుంటే, ఇవాళ అకారణంగా తనను పార్టీ నుంచి సస్పెండ్ చేశారని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన తమను అణగదొక్కడానికి రేవంత్ కుట్రలు చేస్తున్నారని విజయ్ కుమార్ మండిపడ్డారు.

# వెలుగులోకి 8 కొత్త వైరస్‌లు?!


(మొదటి పేజీ తరువాయి) ఈ వైరస్ జాతులను ఆపకపోతే మనుషులకు సోకే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శాస్త్రవేత్తలు చేపట్టిన ఈ ప్రాజెక్ట్‌కు చైనా ప్రభుత్వం నిధులు సమకూరుస్తోంది. ఈ అధ్యయనంలో తేలిన వివరాలను శాస్త్రవేత్తలు వైరోలాజిక సినికా అనే జర్నల్‌లో ప్రచురించారు. ఎలుకల నుంచి సేకరించిన షాంపిల్స్‌లో శాస్త్రవేత్తలు ఈ వైరస్‌లను గుర్తించారు. ఇందులో భాగంగా శాస్త్రవేత్తలు 2017 నుంచి 2021 మధ్య హైనాన్‌లో ఉన్న ఎలుకల నుంచి 682కిపైగా గొంతు నమూనాలను సేకరించి ల్యాబ్‌లో పరీక్షించారు. ఈ పరీక్షల్లో కొత్తగా 8 వైరస్‌ల ఉనికి ఉన్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. వీటిలో బీటా కోరోనావైరస్ అనే కరోనావైరస్ కుటుంబానికి చెందిన వైరస్ ఉండడం ఇప్పుడు అందరినీ షాక్‌కి గురి చేస్తోంది. ఈ ఎలుకల్లో కరనో వైరస్‌లు, ఫ్లేవి వైరెలు, పార్వో వైరస్‌లు, ఆస్ట్రో వైరస్‌లు ఉన్నట్లు గుర్తించారు. ఇక జాండిల్స్, డెంగ్యూకి కారణమయ్యే కొత్త ఫ్లేవి వైరస్‌లు కూడా ఎలుకల్లో ఉన్నట్లు పరిశోధకులు గుర్తించారు. ఇక ఎలుకల్లో గుర్తించిన పార్వో వైరస్‌లు మనుషుల్లో ఫ్లూ, అర్థరైటీస్ వంటి లక్షణాలకు దారి తీస్తాయని పరిశోధకులు చెబుతున్నారు. ఇక చర్మం, శ్లేష్మ పొరల్లో నిరంతర ఇన్‌ఫెక్షన్లకు కారణమయ్యే రెండు పాలిల్లోమా వైరస్‌లను సైతం గుర్తించారు. పొడవాటి తోక కలిగిన ఎలుక జాతుల్లో కొత్త ఫ్లేవి వైరస్, పార్వో వైరస్‌లు ఉన్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ వైరస్‌లు ఎలుకల నుంచి మనుషులకు వ్యాపించే అవకాశం ఉన్నట్లు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అయితే వీటి వ్యాప్తికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందని పరిశోధకులు అభిప్రాయపడుతున్నారు.

# నర్సాపూర్‌పై వీడిన ఉత్కంఠ



(మొదటి పేజీ తరువాయి) పెట్టారు. దీంతో ఈ సీట్లపైనే అసలు సిసలైన హైడ్రామా నడిచింది. మొన్నటి దాకా జనగామ సీటు ఎవరికి ఇస్తారంటూ చర్చ నడిచింది. చివరికి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సొంతం చేసుకున్నారు. జనగామ సీటులాగానే నర్సాపూర్ అభ్యర్థి ఎంపికపై కూడా తీవ్ర ఉత్కంఠ సాగింది. ప్రస్తుత ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి ఇస్తారా? లేదంటే సునీత లక్ష్మారెడ్డికి ఇస్తారా? అన్న ఆసక్తి చోటుచేసుకుంది. తీవ్ర కసరత్తు తర్వాత నర్సాపూర్ సీటుపై సీఎం కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. నర్సాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సునీత లక్ష్మారెడ్డి పేరును ఖరారు చేస్తూ సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డితో కలిసి సునీతకు కేసీఆర్ బీఫామ్ అందచేశారు. మదన్ రెడ్డికి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ ఎంపీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. దీంతో కొద్ది రోజులుగా నర్సాపూర్ టికెట్‌పై సాగుతున్న ఉత్కంఠకు తెరపడినట్లైంది. చివరకు సునీతా లక్ష్మారెడ్డిని నర్సాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా కేసీఆర్ ఖరారు చేశారు. అనంతరం ఆమెకు బీ–ఫామ్ అందజేశారు. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ కీలక సభ్యులు ఏకగ్రీవంగా తీసుకున్న నిర్ణయం పట్ల సీఎం కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం నర్సాపూర్ సిట్టింగ్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్న మదన్ రెడ్డికి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ ఎంపీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారు. పార్టీలో అంతర్గత సర్దుబాటు చేస్తూ, అధినేత కేసీఆర్ ఆధ్వర్యంలో భేటీ అయిన పార్టీ కోర్ కమిటీ సభ్యులు ఈ నిర్ణయం తీసుకున్నారు. అనంతరం సునీతా లక్ష్మారెడ్డిని నర్సాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా కేసీఆర్ ఖరారు చేశారు. అనంతరం ఆమెకు బీ–ఫామ్ అందజేశారు. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ కీలక సభ్యులు ఏకగ్రీవంగా తీసుకున్న నిర్ణయం పట్ల సీఎం కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు. మదన్ రెడ్డి నాతో పార్టీలో మొదటినుంచి కొనసాగుతున్న సీనియర్ నాయకుడు. 35 ఏండ్ల నుంచి నాతో సన్నిహితంగా కొనసాగుతున్న నేతగా నాకు అత్యంత ఆప్తుడు. నాకు కుడి భుజం లాంటివాడు. సోదర సమానుడు. పార్టీ ఆలోచనలను గౌరవించి నర్సాపూర్ ఎన్నికలను తన భుజ స్కందాలమీద వేసుకుని సునీత లక్ష్మారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించే బాధ్యత తీసుకున్నందుకు సంతోషంగా ఉంది. ప్రస్తుతం కొత్త ప్రభాకర్ రెడ్డి ఎంపీగా కొనసాగుతున్న పార్లమెంటరీ స్థానం నుండి మదన్ రెడ్డికి అవకాశం ఇవ్వాలని పార్టీ నిర్ణయించింది. ఈ మేరకు పార్టీ కీలక సభ్యులకు, కార్యవర్గానికి అభినందనలు. వారి సీనియార్టీని పార్టీ గుర్తించి గౌరవించి నందుకు పార్టీ ముఖ్య కార్యవర్గాన్ని అభినందిస్తున్నాను. మెదక్ జిల్లాలో అత్యంత ప్రజాదరణ కలిగిన నేతగా కేవలం నర్సాపూర్‌లోనే కాకుండా జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో వారు పాపులర్ లీడర్. వివాద రహితుడైన మదన్ రెడ్డి సేవలను పార్టీ మరింత గొప్పగా వినియోగించుకోవాల్సి ఉంది. చిన్న చిన్న సర్దుబాట్లు చేసుకుంటూ కీలక సమయంలో ఐక్యంగా ముందుకు పోవడం ద్వారా మదన్ రెడ్డి పార్టీ ప్రతిష్టను మరింత ఇనుమడింప చేశారు. వారికి నా ధన్యవాదాలు అభినందనలు' అని బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ తెలిపారు.

# బిజెపిలో పరిణామాలతో నేతల్లో ఆందోళన




(మొదటి పేజీ తరువాయి) తలపడుతుండటంతో.. టమి భయంతోనే సీనియర్లు పోటీకి దూరంగా ఉంటున్నారని కాషాయ పార్టీలో గుసగుసలు వస్తున్నాయి. మరీ ముఖ్యంగా.. స్వయంగా పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి పోటీ నుంచి తప్పుకోవడంపై ఊహాగానాలు పెరిగిపోయాయి. అంతేకాదు.. సీనియర్ నేత, ఎంపీ లక్ష్మణ్ కూడా పోటీకి దూరంగా ఉండటం ఈ వరుస పరిణామాలతో కమలం పార్టీలో ఏం జరుగుతోందో కార్యకర్తలు, పార్టీ నేతలకు అర్థం కాక తలలు పట్టుకుంటున్నారు. బీజేపీ ప్రకటించిన తొలి జాబితాలో ఎక్కడా సీనియర్లు, కీలక నేతలు.. ఆఖరికి రాష్ట్ర అధ్యక్షుడి పేరు కూడా లేకపోవడం గమనార్హం. పోనీ.. రెండో జాబితాలో అయినా పేరు ఉంటుందా అంటే అది కూడా ప్రశ్నార్థకమేనని తెలుస్తోంది. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో సీనియర్లు దూరంగా ఉండటంతో.. ఈ వ్యవహారం కమలం పార్టీలో చర్చనీయాంశంగా మారింది. కిషన్ రెడ్డి, లక్ష్మణ్‌లే పోటీకి దూరంగా ఉండటంతో తాను కూడా అదేబాటలో వెళ్తున్నట్లు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన అనుచరులు, కార్యకర్తలతో అన్నట్లు తెలుస్తోంది. అంతేకాదు.. ఏ క్షణమైనా ఆయన కాషాయ కండువా తీసేసి కాంగ్రెస్ కండువా కప్పుకొనే అవకాశాలు మెండుగానే కనిపిస్తున్నాయన్న ప్రచారం ఉంది. ఇక సీనియర్ నేత, జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ పరిస్థితి కూడా ఇలానే ఉంది. తొలిజాబితాలో అరుణ పేరూ లేదు.. పోటీకి ఆసక్తి చూపట్లేదు. కారణాలేంటి అనేది తెలియట్లేదు కానీ.. బీసీలను ప్రోత్సహించేందుకు బలమైన బీసీ నేతను బరిలోకి దింపుతానని చెబుతున్నారు. ఇక మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి విషయానికొస్తే.. తనకు బదులుగా కుమారుడికి మహబూబ్‌నగర్ టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఇక విజయశాంతి పార్టీ కార్యక్రమాలకు కూడా దూరంగానే ఉంటున్నారు. అయితే.. కామారెడ్డి నుంచి పోటీచేసే అవకాశం ఇస్తే.. సీఎం కేసీఆర్‌పై పోటీచేస్తానని చెబుతున్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు సీనియర్లు పోటీ చేయకపోవడంపై గల్లీ నుంచి ఢిల్లీ వరకు పెద్ద చర్చే నడుస్తోంది. సీనియర్లు పోటీ నుంచి తప్పుకుంటే ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళతాయని కేడర్ ఆందోళన చెందుతోంది. ఈ మొత్తం వ్యవహారంలో అసలేం జరుగుతోందో తెలియక.. సీనియర్లు ఎందుకిలా చేస్తున్నారో అర్థం కాక బీజేపీ శ్రేణులు, నేతలు తలలు పట్టుకుంటున్న పరిస్థితి. ముందుగానే అభ్యర్థులను ప్రకటించి.. బీఫామ్‌లు కూడా ఇచ్చేసి, మేనిఫెస్టో ప్రకటించి హుస్నాబాద్ నుంచి ఎన్నికల ప్రచారానికి సీఎం కేసీఆర్ శంఖారావం పూరించారు. ఇక అంతకుముందు నుంచే జాతీయ స్థాయి నేతలతో కాంగ్రెస్ ప్రజాక్షేత్రంలోకి వెళ్లడం, భారీ బహిరంగ సభలు నిర్వహిస్తోంది. మొదటి జాబితాను రిలీజ్ చేసిన హస్తం.. త్వరలో మిగిలిన అభ్యర్థులతో రెండో జాబితా రిలీజ్‌కు రంగం సిద్ధం చేస్తోంది. ఇక బీజేపీ కూడా తొలి జాబితాను రిలీజ్ చేసింది.. అయితే ఇందులో సీనియర్లు, ఆశావాహుల పేర్లు లేకపోవడం పలు అనుమానాలు, అంతకుమించి ఊహాగానాలకు తెరలేపుతోంది.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
RNI.TELTEL/2016/ 73311, Cell:8464816456 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in